

# రాజాం శిష్టకరణం

సమాచార పత్రిక



రాజాం, 2021 ఏప్రెల్ 28, బుధవారం, సంపుటి 1 - సంచిక 6 - పేజీలు 4. వెల: ఉచితం ఎడిటర్ : ఉరిటి శశిభూషణ్

# రాజాం ఎంపిడిఒ శంకరావు ఇంట విషాదం

## ♦ తమ్ముడు మరణం

## ♦ కన్నీరు మున్నీరవుతున్న ఎంపిడిఒ కుటుంబం

రాజాం : రాజాం ఎంపిడిఒ బాసూరు శంకరావు ఇంట విషాదం నెలకొంది. ఆయన తమ్ముడు బాసూరు శ్రీనివాసరావు మంగళవారం రాత్రి కన్నుమూసారు. హైద్రాబాద్ విమానాశ్రయంలో పనిచేస్తున్న శ్రీనివాసరావుకు తగ రెండు రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఇది గమనించిన వారి స్నేహితులు మంగళవారం సాయంత్రం అక్కడి అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అయన వెనువెంటనే తుది స్వాస విడిచారు. ఎంపిడిఒ శంకరావు, ఆయన తమ్ముడు శ్రీనివాసరావులు అత్యంత స్నేహితులుగా జీవనం సాగించేవారు. ఆయన మరణవార్త విని శంకరరావు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆయనను ఎవరూ ఓదార్చలేకపోతున్నారు. మృతి చెందిన శ్రీనివాసరావుకు భార్యతో ఆరేళ్ల వయసున్న ఒక కుమార్తె , మూడేళ్ల వయసున్న కుమారుడు కలిగి ఉన్నారు. తమ్ముడు శ్రీనివాసరావు మరణంతో వారి కుటుంబం దయనీయంగా మారిందన్న ఆవేదనతో ఎంపిడిఒ శంకరారావు కుమిలిపోతున్నారు. ప్రతీ సంక్రాతికి హైద్రాబాద్ నుచి తమ్ముడు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో రాజాం చేరుకొని వారం రోజులపాటు సరదాగా గడిపేవారమి తలచుకుంటూ బాధపడుతున్నారు. జ్ఞాపకాలను నెమరివేసుకొని బాధపడుతున్న శంకరరావును చూసేవారు కన్నీరు పరవతమవుతున్నారు. ఎంతో మంది వారి కుటుంబాన్ని ఓదార్చే ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం లేకపోతోంది.



### చిన్నతనం నుంచి కూడా ఎంపిడిఒకు బాధ్యతలు

రాజాం ఎంపిడిఒ శకంరావుకు చిన్నతనం నుంచి బాధ్యతు వహిస్తూ వస్తున్నారు. తన చిన్న తనంలోనే తండ్రి మరణించడంతో అన్నదమ్ములను, ఆక్క చెల్లెల్లల బాధ్యతలు ఈయనపై పడింది. సంతకవిటి మండలం తలతంపర గ్రామానికి చెందిన శంకరరావు తండ్రి ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వారి పిల్లల చిన్న తనంలోనే మరణించారు. తన తండ్రి మరణించడంతో ప్రభుత్వ ఉద్యోగం పొందిన శంకరావు తన 19వ ఏట వివాహం చేసుకొని అక్క చెల్లెల్లకు, అన్నదమ్ములకు చదువులు చెప్పించారు. అదే విధంగా వారికి వివాహాలు కూడా జరిపించారు. ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించారు. తల్లిని అత్యంత ఆప్యాయతా చూసుకుంటున్నారు. తమ్ముడు శ్రీనివాసరావుకు హైద్రాబాద్ జిఎంఆర్ విమానాశ్రయం చిరుద్యోగంలో చేర్పించారు. ఆయన పనితనాన్ని గమనించిన సంస్థ మంచి ఉద్యోగానికి అవకాశం కల్పించారు. గత కొంతకాలంగా వారి జీవితం సాఫీగా సాగుతున్న తరుణంలో వారి ఇంట విషాదం నెలకొంది. ఎంపిడిఒ శంకరరావు, తమ్ముడు శ్రీనివాసరావు ఎంతో అన్యోయంగా ఉండేవారు. అయితే విధి వక్రీకరించి శ్రీనివాసరావును పొట్టన పెట్టుకుంది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబీకులు దుఖ:న్ని దిగ మింగ లేక పోతున్నారు. కాగా శ్రీనివాసరావు అత్తవారు విశాఖపట్నంకు చెందినవారు ఈ విషయం తెలుసుకున్న వారు కూడా బోరుమంటున్నారు. ఎంపిడిఒ శంకరరావు రాజాం , రేగిడి, వంగర, జి.సిగడాం మండలాల్లో మంచి పేరును సంపాదించుకున్నారు. అటు ప్రజాప్రతినిధుల నుంచి , ఇటు అధికారులనుంచి మంచి పేరు సంపాదించుకోవడంతో తమ్ముడు శ్రీనివాసరావు మరణించారని తెలుసుకున్న అభిమానులు శంకారవును కలుసుకొని తమ సానుభూతిని తెలుపుతున్నారు. కాగా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావుతో పాటు మండల స్థాయి నాయకులు ఎంపిడిఒ శంకారవును ఫోన్‌లో పరామిర్శించి సానుభూతిని తెలుపుతున్నారు. ఇదే విధంగా రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంఘ నాయుకులు పక్కి అప్పలదాస్, పక్కి నాగేంద్ర, ఉరిటి శశిభూషణరావు, లోచర్ల గణపతిరావు, బలివాడ వెంకటసూర్యనారాయణ, కొర్లాం సత్యారావు, డి.వి కిషోర్, జయదేవ్, కొందడలరావు, సత్యనారాయణ, డి.జి ప్రాసాద్, బలివాడ శ్రీను, పక్కి రమేష్ పట్నాయక్, కుప్పిలి రమేష్, మధుసూధనరావు, వి. రాజశేఖర్, ఉరిటి జగదీశ్వరావు, కళ్లేపల్లి శ్రీనివాసరావు, పిఒర్ఓ ఎపి శ్రీను, తదితరలు సంతాపాన్ని వ్యక్తం చేసారు.

# శ్రద్ధాంజలి






మానవతా మూర్తి. ఎంతోమందికి ఆదర్శవంతులు, బంధులంటే ప్రాణమిచ్చే సహృదయులు కీ.శే. బాసూరు శ్రీనివాసరావు గారికి మా నివాళి. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని కోరుకుంటూ... ఇట్లు

## రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంక్షేమ సంఘ కార్యవర్గం

| శాస్విత కన్వీనర్ | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి | కోశాధికారి |
|---|---|---|---|
| పక్కి అప్పలదాస్ | ఉరిటి శశిభూషణరావు | లోచర్ల గణపతి | కుప్పిలి బాబూరమేష్ |

| ఉపాధ్యక్షులు | సహాయ కార్యదర్శులు | గౌరవ అధ్యక్షులు | లీగల్ అడ్వైజర్లు |
|---|---|---|---|
| పక్కి నాగేంద్ర | వి. రాజశేఖర్ | బి.వి. సూర్యనారాయణ | కె. కొండలరావు |
| ఉరిటి జగదీశ్వరరావు | డి. జి. ప్రసాద్ | కె. సత్యారావు | ఆర్‌సిహెచ్ జయదేవ్ |
| కళ్లేపల్లి శ్రీనివాసరావు | **పి ఆర్ ఒ** ఎ పి శ్రీను | డి.ఆర్. కిషోర్ | ఎ. సత్యనారాయణ |

| యువజన నాయకులు | | | మహిళా కార్యవర్గం |
|---|---|---|---|
| వి.నాగేంద్రరావు | కె. మధుసూధనరావు | యు. యసోదన్ | పక్కి హేమలత |
| పి. రమేష్ పట్నాయక్ | యు. రాజేష్ | పి. ప్రహ్లాదరావు | ఇతర సభ్యులు |
| కె. రమేష్ | **ఆడిటర్స్** డి.ఆర్. కిషోర్ | బి. చంద్రమౌళి | |